జూన్ 21,2019 ప్రపంచ మానవ వాద దినోత్సవం సందర్భంగా స్టీల్ ప్లాంట్ టౌన్ షిప్ లో గల విశాఖ విమల విద్యాలయం లో నలుగురు పేద విద్యార్థినులకు ఒక్కొక్కరికి 10,000/- రూ॥లు చొప్పున, ఇంకాక విద్యార్థినికి 3000/- రూ॥లు స్కూలు ఫీజు, పుస్తకాలు మరియు యూనిఫారం నిమిత్తం ఆర్థిక సహాయం, మరియు ఇంటర్ విద్యార్థికి 50,000/- రూ॥లు కాలేజీ ఫీజు మరియు పుస్తకాలకై ఆర్థిక సహాయం చేసాము.

జూన్ 23,2019 న స్థానిక పిల్లల పార్కు లో మొక్కలు నాటి రెండు సిమెంటు బల్లలు ఏర్పాటు చేసాం. కాలనీవాసులకు మానవ వికాస వేదిక చేస్తున్న కార్యక్రమాలు అలాగే ఆశయాల గురించి వివరిస్తూ పర్యావరణ పరిరక్షణకై మన బాధ్యత గురించి వివరించాం.

జూన్ 23,2019 ఉక్కు నగరం లోని యువతకు రక్తదాన, శరీర దాన అవయవదానం యొక్క ఆవశ్యకత గురించి వివరిస్తూ మానవ వికాస వేదిక యొక్క లక్ష్యాలలో ఇదీ ఒక భాగమేనని తెలియజేస్తూ 10 మంది యువత చే రక్తదానం చేయించాం.

ఆగష్టు 20,19: జాతీయ శాస్త్రీయ దృక్పథం దినం సందర్భంగా ఉక్కునగరం లోని విశాఖ విమల విద్యాలయం, మరియు ఇస్లాం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మూఢనమ్మకాల నిర్మూలన ఆవశ్యకత గురించి వివరించుతూ, ప్రతీ ఒక్కరు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి దేనిని గుడ్డిగా నమ్మరాదని దానివల్ల ప్రగతికి ఆటంకమని వివరించాం.

సెప్టెంబరు 12, 2019, మానవ వికాస వేదిక ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలంలోని ఇస్లాం పేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వతరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు నిర్వహించి బహుమతులు అందచేసాం.

సెప్టెంబరు 16, 2019 న విశాఖ విమల విద్యాలయం, చైతన్య పాఠశాల మరియు సృష్టి వరల్డ్ స్కూల్ విద్యార్థులు 50 మందికి ప్రతిభా పరీక్షలు నిర్వహించి బహుమతులు అందచేసాం.